క్లుప్తంగా

250 మందికి వైద్య పరీక్షలు



ఎస్ఎన్ పట్నంలో మమత ఆసుపత్రి వైద్యులను సత్కరిస్తున్న మేముసైతం సంస్థ ప్రతినిధులు

రౌతులపూడి: మండలంలోని ఎస్ఎస్ పట్నం లో మేముసైతం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. తునికి చెందిన మమత ఆసుపత్రి సహకారం తో ఈ వైద్య శిబిరం ఏర్పాటు చేశారు. గ్రామానికి చెందిన సుమారు 250 మంది రోగు లకు డాక్టర్లు పరీక్షలు చేశారు. రోగులకు వైద్య సేవలు అందించిన మమత ఆసుపత్రి వైద్యులను మేము సైతం సంక్షేమ సంఘం సభ్యులు సత్కరించి మెమెంటో అందజేశారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

100 మందికి వైద్య పరీక్షలు



ఏలేశ్వరంలో వైద్య పరీక్షలు చేస్తున్న డాక్టర్ విజయ్‌కుమార్

ఏలేశ్వరం: పట్టణంలో ఆదివారం లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహిం చారు. ఈ శిబిరంలో సుమారు 100 మందికి పరీక్షలు చేశారు. స్థానిక డాక్టర్ షణ్ముఖరావు ఆసుపత్రిలో కాకినాడకు చెందిన షుగర్ వ్యాధి నిపుణులు డాక్టర్ విజయ్‌కుమార్ రోగులకు షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులు అం దజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ షుగర్ వ్యాధికి తగిన చికిత్స చేయించు కుంటే అదుపులో ఉంటుందన్నారు. కార్యక్ర మంలో లయన్స్ ప్రతినిధులు అలమండ దుర్గావెంకటప్రసాద్, తూమురౌతు గురయ్య, వూర రాజబాబు, ఉడతల రమణారావు, కోట శ్రీనివాసచక్రవర్తి, సిబ్బంది పాల్గొన్నారు.

ఘనంగా ఇరుముడుల స్వీకరణ



ఏలేశ్వరంలో ఇరుముడులతో ఊరేగింపుగా వస్తున్న అయ్యప్పస్వాములు

ఏలేశ్వరం: పట్టణంలో ఆదివారం అయ్యప్ప స్వాముల ఇరుముడుల స్వీకరణ మహోత్సవం వైభవంగా జరిగింది. 40 రోజుల దీక్ష పూర్తి కావడంతో స్థానిక శివాలయంలోని అయ్యప్ప స్వామి ఆలయంలో గురుస్వాములు వూర శ్రీను, దండు వెంకటేశ్వరరావు, జింకల సత్య నారాయణ చేతుల మీదుగా అయ్యప్పభక్తులు ఇరుముడులు స్వీకరించారు. అయ్యప్పమా లధారులు, వారి కుటుంబ సభ్యులతో ఆలయం కిటకిటలాడింది. అనంతరం అయ్యప్పస్వాములు ఊరేగింపుగా స్థానిక పాత బస్టాండ్ సమీపంలోని వినాయకుడి ఆలయం వద్దకు చేరుకున్నారు. అక్కడ నుంచి ప్రత్యేక వాహనాల్లో శబరిమలకు పయనమయ్యారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

వాసవీమాతకు సారె సమర్పణ

గోకవరం: ఆర్యవైశ్యుల ఇలవేల్పు వాసవీక న్యకాపరమేశ్వరి అమ్మవారికి ఆదివారం సారె సమర్పించారు. గోకవరంలోని అమ్మవారి ఆలయంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వ హించి సారె సమర్పించారు. వివిధ రకాల పిండి వంటలు, స్వీట్లను ఆర్యవైశ్య కల్యాణ మండపం నుంచి మెయిన్ రోడ్డులో దేవిచౌక్ మీదుగా పాత బస్టాండ్ వరకూ ఊరేగిం చారు. అనంతరం కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయం వద్ద ప్రసాద వితరణ ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సేవా సంఘ సభ్యులు, మహిళా సంఘ సభ్యులు పాల్గొన్నారు.

మండల అధికారుల నంబర్లు

ఏలేశ్వరం:

తహసీల్దార్	- 98499 03921
ఎండీపీఓ కార్యాలయం	- 98493 36599
ఎంఈఓ	- 94942 10420
ఏపీఓ	- 70939 98217
ఏపీఎం	- 73373 16825
ఎస్సై	- 94409 04835
మండల వైద్యాధికారి	- 99662 06287
నగర పంచాయతీ కమిషనర్	- 96520 65430
మండల వ్యవసాయాధికారి	- 83310 56609
ఫారెస్టు రేంజర్	- 94403 28540

కిర్లంపూడి:

తహసీల్దార్	- 98499 03886
ఎంపీడీఓ	- 91009 70617
ఎంఈఓ	- 90009 12335
ఎంఈఓ-2	- 98487 43433
ఏపీఓ	- 83744 46309
ఏపీఎం	- 96523 04151
ఎస్సై	- 94409 04834
కిర్లంపూడి వైద్యాధికారి	- 77024 41029
వీరవరం వైద్యాధికారి	- 89193 43269
గెద్దనాపల్లి వైద్యాధికారి	- 81066 28018

ఆహారం.. ఆరోగ్యం

- పరిశుభ్రత పాటిస్తే సంపూర్ణ ఆరోగ్యం
- తాజా కూరగాయలు, పండ్లు ఆహారంలో భాగం కావాలని సూచిస్తున్న వైద్యులు
- వ్యాధుల బారిన పడకుండా వ్యక్తిగత జాగ్రత్తలు తప్పనిసరి



జగపతినగరంలో తాజా కూరగాయల విక్రయాలు

కిర్లంపూడి: మారుతున్న కాలంలో ప్రతిఒక్కరూ ఆరోగ్యంగా జీవించాలంటే పరిశుభ్రమైన ఆహారం తప్పనిసరి. నాలుగేళ్ల క్రితం కోవిడ్ వంటి విపత్కర పరిస్థితులు సంభవించడంతో మానవుని జీవనశైలి పూర్తిగా మార్పు చెందింది. ప్రజల్లో పరిశుభ్రత, ఆహారంపై చైతన్యం పెరిగింది. ప్రతిఒక్కరూ తాజా ఆహారం తీసుకోవడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటిం చడాన్ని అలవాటుగా చేసుకున్నారు. జగ్గంపేట నియోజకవర్గంలోని పలువురు ఇంటి పంటకు ప్రాధాన్యం ఇస్తున్నారు. ఇంటి పరిసరాల్లోనే కూర గాయలు సాగు చేస్తూ వాటినే వినియోగిస్తున్నారు.

పరిశుభ్రతే రక్ష

వాతావరణంలో మార్పులు రావడంతో ప్రజలు నిత్యం ఏదో ఒక వ్యాధి బారినపడక తప్పడం లేదు. పరిశుభ్రమైన ఆహారాన్ని తినేవారు కాలాలు మారినా వ్యాధుల బారిన పడాల్సిన అవసరం ఉం డదని వైద్యులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో వ్యాధుల బారిన పడకుండా ఉండాలంటే వ్యక్తిగత, పరసరాల పరిశుభ్రతతో పాటు వ్యాయామం, యోగా, ధ్యానం మంచి ఆహారం తీసుకోవాలని సూచిస్తున్నారు.

జంక్‌ఫుడ్స్‌కు దూరంగా ఉండాలి

మానవుని జీవనశైలిలో తాజా కూరగాయలు, పం డ్లు నిత్యం ఆహారంలో భాగం చేసుకోవాలి. నిల్వ చేసిన ఆహార పదార్థాలకు సాధ్యమైనంత దూరం గా ఉండాలి. తీపి పదార్థాలు తక్కువగాను, పీచు పదార్థాలు ఎక్కువగా తీసుకోవాలి. ప్రధానంగా పిజ్జాలు, బర్గర్లు, జంక్‌ఫుడ్స్, కూల్‌డ్రింక్స్ వంటికి దూరంగా ఉండాలి. డ్రింక్స్‌కు బదులుగా కొబ్బరి నీరు, మజ్జిగతో చేసే లస్సీ, బటర్ మిల్క్, చెరకు రసం తీసుకోవడం మంచిదని వైద్యులు సూచిస్తు న్నారు.

కలుషిత నీటితో రోగాలు

కలుషితమైన నీటిని తాగడం వల్ల ప్రజలు త్వరగా వ్యాధుల బారినపడే అవకాశాలు ఉన్నాయి. కాలాన్ని బట్టి పరిశుభ్రమైన తాగునీటిని తీసుకోవా లి. సాధ్యమైనంత వరకూ గోరువెచ్చని నీటిని తీసు కోవడం వల్ల వ్యాధుల బారినపడే అవకాశాలు తక్కువగా ఉంటాయి. ఆహారంలో నిత్యం పప్పుధా న్యాలు, ఆకుకూరలు ఉండేలా చూసుకోవడం మం చిది. ఉదయం, సాయంత్రం సమయాల్లో డ్రైఫ్రూట్స్ తీసుకోవడం వల్ల శరీరానికి కావాల్సిన పోషకాలు అందుతాయి. కాలానికి అనుగుణంగా పండ్లు తీసుకుంటే శరీరంలో రక్త ప్రసరణ బాగుం టుంది.

చేతులు శుభ్రంగా ఉంచుకోవాలి

భోజనం, అల్పాహారం తినడానికి ముందు తప్పని సరిగా చేతులు శుభ్రం చేసుకోవాలి. ఆహారం వేడిగా ఉన్నప్పుడే తినాలి. వేడిగా తింటే ఆహారం రుచి తెలియడమే కాకుండా త్వరగా జీర్ణమవుతుం ది. ఆహారాన్ని ఒకేసారి ఎక్కువగా తీసుకోకుండా జాగ్రత్త పడాలి.

మన ఆరోగ్యం.. మన చేతుల్లోనే..



మన ఆరోగ్యాన్ని కాపాడు కునే బాధ్యత మన చేతు ల్లోనే ఉంది. తాజా కూరగా యలు, ఆకు కూరలు, పం డ్లు ఎక్కువగా తినడం వల్ల ఆరోగ్యంగా జీవించవచ్చు. మాంసాహారం ఎక్కువగా తీసుకోవడం మంచిది కాదు. శీతా కాలంలో త్వరగా జీర్ణమయ్యే ఆహారాన్ని తీసుకో వాలి. ఆహారం తీసుకునే ముందు చేతులు శుభ్రం చేసుకోవాలి. – బి.రాంబాబు నాయక్, పీహెచ్‌సీ వైద్యాధికారి, కిర్లంపూడి

కూరగాయలు అధరహో

తుని: కార్తికమాసం కావడంతో ఎక్కువ మంది శాఖాహారంపైనే ఆసక్తి చూపుతున్నారు. దీంతో కూరగాయల ధరలకు రెక్కలు వచ్చాయి. ఏది కొనాలన్నా ధరలు చుక్కలను చూపిస్తున్నాయి. మార్కెట్‌కు వెళితే రూ.1000 పెడితే కాని సంచి నిం డటం లేదు. వారానికి అంత సొమ్ము కూరల కోసం వెచ్చించ లేమని సామాన్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. స్థానిక కూరగాయలు అందుబాటులో లేకపోవడంతో ఇతర ప్రాంతాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. రాష్ట్ర మార్కెటింగ్ శాఖ అధికా రులు ధరల నియంత్రణ విషయంలో విఫలం చెం దారు. ఉల్లి నుంచి మిర్చి వరకూ ధరల చూస్తే గుం డె గుబేల్ మంటోంది. బీర, వంకాయ, ఆనభ, బీన్స్, కాలీఫ్లవర్, ఆకార, పచ్చి బఠాని, బీన్స్ పిక్కలు, క్యారెట్, అల్లం, చిక్కుళ్లు తదితర కూర గాయల ధరలు ప్రజలకు అందుబాటులో లేవు. రిటైల్ వ్యాపారులు ధరలు పెరుగుదలతో అమ్మ కాలు తగ్గాయని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.



తుని రైతు బజారులో కూరగాయల దుకాణం

ప్రజాహక్కుల సభను విజయవంతం చేయాలి

రౌతులపూడి: విజయవాడలో డిసెంబర్ 4న నిర్వహిం చే ప్రజాహక్కుల సభను విజయవంతం చేయాలని కోరుతూ ఆదివారం సీపీఐ (ఎంఎల్) లిబరేషన్ కార్య కర్తలు బైక్ ర్యాలీ చేపట్టారు. మండలంలోని ములగ పూడి, రాజవరం, బలరామపురం, రౌతులపూడి, బం గారయ్యపేట మీదగా ఎం.చామవరం, పి.చామవరం , పారుపాక, కోడూరు, ఎస్.అగ్రహారం వరకు ర్యాలీ చేశారు. ఈ సందర్భంగా ఆ పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు బుగతా బంగార్రావు మాట్లాడుతూ ప్రభు త్వం సూపర్ సిక్స్ అమలులో విఫలమైంది...పీపుల్ సిక్స్ సాదిద్దాం..అనే ప్రధాన లక్ష్యంతో ఈ సభను నిర్వహించనున్నట్లు తెలిపారు. మత రాజకీయాలను తరిమివేయాలని ఆయన పిలుపు నిచ్చారు. మండలం లోని ప్రతిఒక్కరూ విజయవాడకు తరలివచ్చి సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

నేడు తుని నుంచి శబరిమలకు ప్రత్యేక బస్సు సర్వీసు

తుని: శబరిమల అయ్యప్పస్వామి దర్శనానికి వెళ్లే భక్తుల కోసం సోమవారం తుని నుంచి ప్రత్యేక బస్సు సర్వీసు నడుపుతున్నట్లు స్థానిక ఆర్టీసీ డిపో మేనేజర్ కిరణ్‌కుమార్ ఆదివారం ఓ ప్రకటనలో తెలి పారు. తుని నుంచి మధ్యాహ్నం బస్సు బయ లుదేరుతుందన్నారు. 10 రోజుల పాటు 17 క్షేత్రా లను దర్శించుకునేందుకు 2 ప్లస్ 2 సీట్లు కలిగిన బస్సు వేశామన్నారు. 10 రోజుల టూర్‌కు టికెట్ ధర రూ.7600లుగా నిర్ణయించామన్నారు. అన్నవ రం, శ్రీశైలం, మహానంది, కాణిపాకం, శ్రీపురం, అరుణాచలం, పళని, గురువాయూర్, పంబ, త్రివేం ద్రం, కన్యాకుమారి, రామేశ్వరం, మధురై, కంచి, తిరుపతి, శ్రీకాళహస్తి, విజయవాడ క్షేత్రాలను దర్శిం చుకోవచ్చన్నారు. స్వాములతో పాటు సాధారణ భక్తులు కూడా రావచ్చునని తెలిపారు. మరిన్ని వివ రాల కోసం 85550 58080, 73829 13216 నం బర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

అలరించిన చిన్నారుల నృత్యప్రదర్శన



కళావేదిక మీద నృత్యం చేస్తున్న చిన్నారులు

అన్నవరం: స్థానిక రత్నగిరి దేవస్థానంలోని రామా రాయ కళావేదిక మీద ఆదివారం చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతిక ప్రదర్శనలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. కార్తిక మాసం సం దర్భంగా పలువురు చిన్నారులు భరతనాట్యం, కూచిపూడి నృత్యాలతో పాటు భక్తి గీతాలకు నృ త్యం చేసి అందరి ప్రశంసలు పొందారు. చిన్నారు లను దేవస్థానం అధికారులు అభినందించారు.

త్రుటిలో తప్పిన పెనుప్రమాదం

- ప్రైవేటు స్కూల్ బస్సును ఢీకొట్టిన కారు
- హైవేపై నిలిచిన ట్రాఫిక్



మల్లేపల్లిలో బస్సులోకి దూసుకుపోయిన కారు. దెబ్బతిన్న కారు ముందుభాగం (ఇన్‌సెట్‌లో)



మల్లేపల్లిలో హైవేపై నిలిచిన ట్రాఫిక్

గండేపల్లి: పదహారో నం బర్ జాతీయ రహదారిపై మండలంలోని మల్లేపల్లి వద్ద ఆదివారం త్రుటిలో పెను ప్రమాదం తప్పింది. పోలీసుల కథనం ప్రకారం.. దివాన్‌చెరువుకు చెం దిన కుటుంబ సభ్యులు జి.వీరపండు, వీరనా గమణి, పీఎస్ఎస్ గోవింద్, శ్రీహరిసాయి కారులో బెండపూడిలో ఫంక్షన్‌కు వెళుతున్నారు. మండలం లోని మల్లేపల్లి కొత్తూరు సెంటర్‌కు వచ్చేసరికి రాజ మహేంద్రవరం వైపునకు యూటర్న తీసుకుంటున్న ఓ ప్రైవేటు ఇంజినీరింగ్ కళాశాలకు చెందిన బస్సును కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో శ్రీహ రిసాయిని గాయపడగా హైవే అంబులెన్స్‌లో జగ్గం పేట ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ప్రమాద సమ యంలో పెద్దశబ్దానికి గ్రామస్తులు ఉలిక్కిపడి అక్క డకు చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. రహదా రికి మధ్యలో ప్రమాదం చోటు చేసుకోవడంతో రాజ మహేంద్రవరం వైపు ట్రాఫిక్ నిలిచిపోయింది. కారు బస్సులోకి దూసుకుపోవడంతో ముందు భాగం నుజ్జునుజ్జయ్యింది. రోడ్డు సేఫ్టీ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకున్న ప్రమాదానికి గురైన వాహనా లను పక్కకు తీయించి ట్రాఫిక్‌ను క్రమబద్ధీకరిం చారు. దీనిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చే చేస్తు న్నట్టు గండేపల్లి పోలీసులు తెలిపారు.

వీరబ్రహ్మేంద్రస్వామి ఏపీలో పుట్టడం మన అదృష్టం



సమావేశంలో ప్రసంగిస్తున్న వీరం భట్లయ్య

జగ్గంపేట: కాలజ్ఞాన సృష్టికర్త శ్రీమద్ వీరబ్రహ్మేం ద్రస్వామి ఆంధ్రప్రదేశ్‌లో పుట్టడం మన అదృ ష్టమని బ్రహ్మంగారి 8వ తరం మునిమనముడు వీరం భట్లయ్య అన్నారు. జగ్గంపేట పల్లవు వీధిలో వీరబ్రహ్మంగారి 87వ వార్షికోత్సవాల సందర్భంగా ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన ప్రసంగిం చారు. వీరబ్రహ్మంగారి చరిత్రపై ఐదు రోజుల పాటు ప్రజలకు ఉపన్యాసం ఇస్తామని తెలిపారు. బ్రహ్మంగారు చెప్పిన భవిష్యత్‌పై నేటికి ప్రజలకు ఎంతో నమ్మకం ఉందని అన్నారు. కార్యక్రమంలో వరద భవర్లింగం కుటుంబ సభ్యులు, జిల్లా విశ్వ బ్రాహ్మణ సంగ గౌరవాధ్యక్షుడు ఉమాశంకర్, జిల్లా ప్రముఖులు అత్తిలి వీర బ్రహ్మం, ధర్మారావు, ఆవు పాటి తాతాచారి తదితరులు పాల్గొన్నారు.

నారాయణస్వామికి సన్మానం



ఏలేశ్వరంలో నారాయణస్వామిని సన్మానిస్తున్న కార్మికులు

ఏలేశ్వరం: తూర్పుకాపు కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన మున్సిపల్ కౌన్సిలర్ మూది నారా యణస్వామిని పట్టణంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. స్థానిక దిబ్బలపాలెంలో నారాయ ణస్వామి ఇంటి వద్ద పట్టణ మార్కెట్ జట్టు కార్మి కులు పూలమాల, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా నారాయణస్వామి మాట్లాడుతూ తూర్పుకాపుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తా నన్నారు. కార్యక్రమంలో పలువురు కార్మికులు పాల్గొన్నారు.

నేడు కార్తిక దీపోత్సవం

గోకవరం: స్థానిక పర్వతవర్థినీ సమేత రామలింగే శ్వరస్వామి ఆలయం వద్ద సోమవారం సాయం త్రం దీపోత్సవం నిర్వహించనున్నట్టు ఆలయ కమిటీ సభ్యులు ఆదివారం తెలిపారు. భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సత్కారం

శంఖవరం: రాష్ట్రస్థాయి ఉత్తమ సోషల్ ఉపాధ్యా యుడిగా ఎంపికైన కేవీవీఆర్ కోటేశ్వరరావును ఆంధ్రప్రదేశ్ సాంఘిక శాస్త్ర ఫోరం ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. 2022 నుం చి ఆయన స్థానిక మోడల్ స్కూల్‌లో సోషల్ ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భం గా కోటేశ్వరరావు అందించిన సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో పలువురు ఉపా ధ్యాయులు పాల్గొన్నారు.

డివైడర్‌ను ఢీకొట్టిన కారు



నీలాద్రిరావుపేటలో ప్రమాదానికి గురైన కారు

గండేపల్లి: జాతీయ రహదారిపై మండలంలోని నీలాద్రిరావుపేట వద్ద కారు డివైడర్‌ను ఢీకొట్టిన ఘటనలో త్రుటిలో పెనుప్రమాదం తప్పి ప్రయాణి కులు సురక్షితంగా బయటపడ్డారు. వివరాల్లోకి వెళితే... నందిగామంకు చెందిన పల్లీలపాటి కొరవి స్వామి తన భార్య, పిల్లలతో కారులో అన్నవరం దైవ దర్శనానికి వెళ్లారు. తిరుగు ప్రయాణంలో మం డలంలోని నీలాద్రిరావుపేట వద్దకు వచ్చే సరికి కారు నడుపుతున్న స్వామికి రెప్పపడటంతో కారు అదుపుతప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదం లో కారులో ఉన్న ప్రయాణికులకు ఎటువంటి గాయాలు కాలేదు. కారు ముందు భాగం దెబ్బతిం ది. రోడ్డు సేఫ్టీ వాహన సిబ్బంది స్థానికుల సహాయంతో కారును పక్కకు తీయించారు.

బీమా ప్రీమియం రైతులే చెల్లించుకోవాలి

తొండంగి: రబీ పంటలకు సంబంధించి రైతులే బీమా ప్రీమియం చెల్లించుకోవాలని మండల ఏఓ ఎస్.నరసింహం సూచించారు. ఉన్నతాధికారుల మార్గదర్శకాల ప్రకారం ప్రకృతి వైపరీత్యాలు వచ్చి నప్పుడు పంట నష్టపరిహారం పొందాలంటే రైతులు తాము సాగు చేసిన పంటకు బీమా చేయిం చుకోవాలన్నారు. వరి పంటకు ఎకరాకు రూ.630 ప్రీమియం డిసెంబర్ 31 లోపు చెల్లించాలన్నారు. మినుము, పెసర పంటలకు ఎకరాకు రూ.300 చెల్లించాలన్నారు. బీమా ప్రీమియం చెల్లింపునకు గ్రామ సచివాలయ అగ్రికల్చర్ అసిస్టెంట్లను సంప్ర దించాలని సూచించారు.

గ్రామాల్లో వన భోజనాల సందడి

- వైభవంగా వనసమారాధనలు
- కార్తిక దామోదరునికి విశేష పూజలు
- ఆటపాటలతో సందడి చేసిన యువత



గోకవరంలో లక్కీడిప్ గెలుచుకున్న మహిళకు వెండి ప్రతిమ అందిస్తున్న తూర్పుకాపు సంఘం నాయకులు

గోకవరం: గ్రామ శివారున బురదకాలువ సమీపం లోని మామిడి తోటలో ఆదివారం తూర్పుకాపు వన సమారాధన ఘనంగా జరిగింది. ఉదయం తోటలోని ఉసిర చెట్టు వద్ద సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. మధ్యాహ్నం నిర్వహించిన వనస మారాధనలో మండలంలోని వివిధ గ్రామాలకు చెం దిన సుమారు మూడు వేల మంది తూర్పుకాపు సం ఘం సభ్యులు పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. వైఎస్సార్ సీపీ యువనాయకుడు తోట రాంజీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఆయనను సంఘం సభ్యులు ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు. మహిళలకు, చిన్నారులకు పలు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. సంఘం తర ఫున లక్కీడిప్ ద్వారా మహిళకు 31 గ్రాముల వెండి వినాయక ప్రతిమను అందజేశారు. అలాగే సుంకర సావిత్రి జ్ఞాపకార్థం ఆయన కుమారుడు సుంకర వీరబాబు, ఎంపీపీ సుంకర శ్రీవల్లి దంపతులు పది మందికి ఉచితంగా చీరలు అందజేశారు. కార్యక్రమం లో సంఘం అధ్యక్షుడు తుమ్మల చిన్నబ్బు, కార్యదర్శి తుమ్మల రామకృష్ణ, గౌరవాధ్యక్షుడు సుంకర వెంకట రమణ, జెడ్పీటీసీ మాజీ సభ్యుడు పాలూరి బోసు బాబు, నాయకులు సుంకర వీరబాబు పాల్గొన్నారు.



ఏలేశ్వరంలో ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేస్తున్న మహిళలు, భక్తులు

జగ్గంపేటలో...

జగ్గంపేట: గ్రామంలో ఆదివారం కార్తిక వనసమారా ధనలు ఘనంగా జరిగాయి. వివిధ కుల సంఘాల ఆధ్వర్యంలో వనసమారాధనలు ఏర్పాటు చేశారు. ఆయా వర్గాలకు చెందిన సభ్యులు కుటుం సమేతంగా పాల్గొని సందడి చేశారు. క్షత్రియ పరిషత్ ఆధ్వర్యం లో నిర్వహించిన వనసమారాధనకు ఎమ్మెల్యేలు దాట్ల బుచ్చిరాజు, జ్యోతుల నెహ్రూ, మాజీ ఎమ్మెల్సీ చైతన్యరాజు, పెద్దాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ సూరిబాబు రాజు ముఖ్య అతిథులుగా హాజర య్యారు. వారిని క్షత్రియ పరిషత్ నేతలు సత్కరించి అల్లూరి సీతారామరాజు జ్ఞాపికలను అందజేశారు. తూర్పుకాపు సంఘం ఆధ్వర్యంలో జరిగిన వనస మారాధనకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సంఘ నేతలు ఎమ్మెల్యేను శాలువా, పూలమాలతో సత్కరించి జ్ఞాపిక అందజే శారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్‌వీ ఎస్ అప్పలరాజు, జగ్గంపేట మండల అధ్యక్షులు మారిశెట్టి భద్రం, జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జి తుమ్మలపల్లి రమేష్, జీను మణిబాబు తదితరులు పాల్గొన్నారు.

కోటనందూరు మండలంలో..

కోటనందూరు: మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఆదివారం కార్తిక వనసమారాధనలు నిర్వహించారు. కుల సంఘాల ఆధ్వర్యంలో భారీ వనసమారాధనలు ఏర్పాటు చేయగా ఆయా సామాజిక వర్గీయులు పాల్గొని ఆటపాటలతో సందడి చేశారు. తొలుత కార్తిక దామోదరునికి పూజలు చేశారు.

ఏలేశ్వరంలో...

ఏలేశ్వరం: పట్టణంలో ఆదివారం కార్తిక వనసమారా ధన ఘనంగా నిర్వహించారు. స్థానిక లింగవరంకా లనీలోని ఎంపీపీ పాఠశాల ఆవరణలో జరిగిన వన సమారాధనలో వందలాదిగా మహిళలు, భక్తులు పాల్గొన్నారు. తొలుత ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. లింగవరం కాలనీతో పాటు చుట్టు ప్రక్కల నుంచి వందలాది మంది భక్తులు పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. కార్యక్రమంలో గట్టెం వెంకటరమణ, గట్టెం పెదకాపు తదితరులు పాల్గొన్నారు.

కిర్లంపూడిలో...

కిర్లంపూడి: కార్తిక మాసాన్ని పురస్కరించుకుని కిర్లం పూడిలో ఆదివారం వనసమారాధన ఏర్పాటు చేశారు. కుమ్మరివీధి శివారున గొంప నూకరాజు వార సుల ఆధ్వర్యంలో వనసమారాధన నిర్వహించారు. తొలిత రామకృష్ణ, లక్ష్మీనారాయణ, తిరుమలరావు దంపతులు ఉసిరి చెట్టుకు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక పరిసర గ్రామాల నుంచి అధిక సంఖ్యలో మహిళలు, అయ్యప్పస్వాములు, వేలాది మంది భక్తులు పాల్గొని అన్నప్రసాదం స్వీకరించారు.

చిన్న షిర్డీ ఆలయానికి భక్తుల పాదయాత్ర



పాదయాత్ర చేస్తున్న మహదేవ బాబా, సాయి భక్తులు

తుని రూరల్: కార్తికమాసాన్ని పురస్కరించుకుని ఎస్.అన్నవరం నుంచి సాయి భక్తులు సుభద్రయ్య మ్మపేటలోగల చతుర్ముకసాయి (చిన్న షిర్డీ) ఆల యానికి పాదయాత్ర నిర్వహించారు. ఆదివారం ఎస్.అన్నవరంలోని రామసాయి మందిరం నుంచి తుని, కత్రాళ్లకొండ, కొలిమేరు మీదగా సుభద్రయ్య మ్మపేట చిన్న షిర్డీ ఆలయానికి (15 కిలో మీటర్లు) పాదయాత్ర చేశారు. ఆలయ ధర్మకర్త ఆళ్ల నాగేశ్వర రావు, పాల్తేరు గ్రామానికి చెందిన మహదేవ బాబా ఆధ్వర్యంలో వంద మందికిపైగా భక్తులు పాదయాత్ర చేశారు. తుమ్మల శ్రీను, చాబండి నాగే శ్వరరావు, సూర్యప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా గౌరీదేవి ఊరేగింపు

తుని: స్థానిక పల్లపు వీధిలోని వీరభద్రసమేత గౌరీదేవి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహిం చిన అమ్మవారి ఊరేగింపు కన్నులపండువగా సాగింది. పట్టణానికి చెందిన మహిళలు కలశాలను శిరస్సున ధరించి పట్టణంలో ఊరేగింపు నిర్వహిం చారు. అనంతరం అమ్మవారి ఆలయానికి చేరుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఊరేగిం పులో వేషధారణలు, సంప్రదాయ నృత్యాలు భక్తు లను ఆకట్టుకున్నాయి.